# ఆఫీసరూ- తాళిస్తావా?"



ఫైళ్ళలో దూర్చిన తలయెత్తి ప్యూను నర్సయ్యవైపు క్వొశ్చెన్ మార్కు ముఖంతో చూసేను. నాబోటివాళ్ళను ఎంతోమందిని చూసివున్న నర్సయ్య నా ముఖంలో ఫీలింగ్స్ పసిగట్టి అన్నాడు 'ఏమో నండి... నాకదంతా తెల్దు... ఆయన చేతిలో ఏదో కాగితం మాత్రం వుంది.' నే నులిక్కిపడ్డాను. నిన్న నే నర్సయ్య నా 'లీవ్ అప్లికేషన్' అయ్యగారిదగ్గరికి చేర్చివుంటాడు. కుర్చీ వెనక్కితోసి నేను ముందుకు నడిచేను. అన్నితలలు ఫైళ్ళలోంచి బయటికివచ్చేయి. కళ్ళజోళ్ళ లోంచి చూసేవి, మామూలువి వెరసి అందరి కళ్ళు నా మీదే వున్నాయి. పైలట్ లా నర్సయ్య ముందు వెళ్తుంటే కాలర్ సర్దుకుంటూ ఆఫీసర్ గదివైపు నడిచేను.

ఆయన ఏదో కాగితం తిరగేస్తు న్నట్లున్నారు. నా రాక గమనించ లేదు. నేను వచ్చిన సూచనగా సన్నగా దగ్గేను. ప్రక్కగా టైపు మిషన్ మీద నాట్యంచేస్తున్న స్టెనో మంజుల వేళ్ళు ఆగిపోయాయిగాని, 'స్ట్రిక్టు' అని పేరు తెచ్చుకున్న ఆఫీ సర్ నరసింహామూర్తిగారి చూపులు మాత్రం కాగితానికి పైకి క్రిందకు గాని పైకిగాని జరగలేదు. ఇక దగ్గి లాభంలేదని 'పిలిచారట గా!' అన్నాను. ఎన్నడూ లేనిది ఏమిటబ్బా! నా మనసు యిలా అలలపై తేలిపో తున్నది? అందులో ఆఫీసర్ముంతు అంత ధైర్యంగా... ఒహ్!

ఆయన చూస్తున్నది ఆపి 'కూర్చో' అన్నారు.

వెంటనే కూర్చోవటం గుమాస్తా లకు రివాజు కాదుగాబట్టి నిల్చొనే 'చెప్పండి' అన్నాను

'ఈ లీవ్ లెటర్ నీదేనా?'

'ఇటివ్వండి. చూసి చెబుతాను' అని తీసుకున్నాను అయన చేతిలో కాగితం.

నా కళ్ళు అయన కళ్ళల్లో కన్పడ్డ ఆశ్చర్యం 'కాచ్' చేయకపోలేదు.

చూసి నిర్లక్ష్యంగా టేబుల్ మీద పడేస్తూ 'క్రింద నా సంతకం, బ్లాక్ లెటర్సులో నా పేరూ ఉన్నాయి గదండి' అన్నాను

ఆయన భ్రుకుటి ముడుచుకుం టున్నకొద్దీ నాకు ఉత్సాహం ఎక్కు వయింది. ఇవాళ యిక భయపడ దలుచుకోలేదు. తాడో పేడో తేల్చుకోవాలి కుంటి సాకులు చెప్పి 'లీవ్' గ్రాంటుచేయకపోవటం ఆయన అలవాటు. నాకు గుర్తున్నంత వరకు, ఎవరికీ సణగకుండా, ఆఫీసు భాషలో చెప్పాలంటే 'ఎడవకుండా' ఎప్పుడూ ఒక్క 'కాజువల్ లీవ్' కూడ శాంక్షన్ చేసిన పాపాన పోలేదు

'ఇప్పుడు ఈ లీవ్ ఎందుకు?'

అన్నారాయన విచారించి వుంటాడు. అదిగాక నా జవాబువిని నాలిక

సగం కోరికేనుకుని ఉంటారు... "అదీ దానిలోనే వుందండి.. చూడండి" అన్నాను. ఆయన బిత్తరపోయినట్లు కంపడ్డారు ఎవరూ ఆయనకు ఇలా సమాధానం చెప్పి వుండరు

కళ్ళజోడులోంచి లీవ్ లెటర్ చూస్తూ అన్నాడు

"పెళ్ళా! నీ ...?"

పెళ్ళి నాకు నిషిద్ధమయినట్లు నేను పెళ్ళికి తగనూ అన్నట్లు చెప్పాడు. నాకు ఉడికిపోయింది.

"ఓరి ఓయీ నరసింహమూర్తీ!" ప్రతీలీవు భయంకరా! నీ బోడి హ్యూమర్ చాలించు" అని గద్దిద్దామను కున్నాను గాని వేళగానివేళ పోడి గాదు యని ఊరుకొని,

"మరేనండి" అని ప్రకాశముగా అన్నాను.

కైపుమిషన్ ముందు మంగాల ముసి ముసి నవ్వులమీద జేబు రుమాలు కప్పేసింది

"గాడు సబ్బారావ్! నీవు యి తరుము దు లీవ్ ఎప్పుడు తీసు కున్నావ్ ?"

నేనేందు, మన ఆఫీసులో ఎవ రయినా అని మనసులో అనుకొని పైకి మాత్రం "మీరు యీ ఊరు రాకముందండి" అన్నాను కసిగా.

"అంటే ఒక సంవత్సరం అయిం దన్నమాట" అన్నాడు నా పట్టు పట్టి చుకోండా.

"ఏదో తమదయవల్ల..." గరళం బయటకు వస్తున్నదిం

ఎప్పుడు లీవు అడిగినా యిచ్చిన పాపాన పోలేదు. అనవసరంగా పెళ్ళి రెండుసార్లు వాయిదా వేసుకో వలసి వచ్చింది. అందుకనే కసి అంతా చూపెడుతూ ఆ మాట అన్నాను

కళ్ళజోడు కింద పెదాలు నవ్వేయి జేబులోంచి పెన్ దీస్తూ అన్నారు. "ఇంకెంత లీవుంది ?" "ఎంతుంటె ఏంలేగురూ! నీవిచ్చేదా చచ్చేదా ?" అని మనసులో అనుకుని "ఓ నెలరోజుల పైమాటే" అన్నాను.

"పొడిగించవుకదా ?"

నాలో ఆశలు చిగురించబోతు న్నాయి. వెంటనే అన్నాను 'మీ మీద ఒట్టు.'

"పెళ్ళి ఎన్నిరోజులు జరుగుతుం దంటావ్ ?"

ఆ గొడవలన్నీ నీకెందుకు? అని స్వగతంలో అనుకుని 'బహుశః ఒకటో... రెండో... మూడో... నాలుగో అయిదో.." తర్వాత పొడటం నాకే బాగనిపించలేదు.

"అవునా! మహాఅయితే వారం వేసుకో. అవునా? నీవే ఒప్పుకుంటు న్నావా ?"

నరసింహమూర్తిగారు ఈ సంభాషణ ఎక్కడకు తీసుకుపోతాడో తెలియటంలేదు యీమారుకూడ

లేవు ఎగనామం పెట్టే సూచనలే కనపడుతున్నాయి.

'వాట్ సుబ్బారావ్! మాట్లా తవ్వ? 'చిన్న సైజు అరువులాటి ఆఫీ సర్‌గారి మాటకు యీ ఆ క ంలోకి వచ్చేను.

'అంతేగదండి. యీకాలం ఒక రోజు పెళ్ళిళ్ళే గగనం.. అటువం టప్పుడు అ దురోజుల ంటే కష్టమే కదండి' అని లౌ క్యమాడేను.

'అవునా మరి! నీవు నెలరోజులు సెలవుపెట్టావా! నిజ గా నెల అవ సరమంటావా! ఓ వారం రో జులు చాలదూ! వ చ్చే ది ఇనస్పెక్షన్ పీరియడ్... నీలా సిన్సియర్‌గా చేసేది ఎంతమంది చెప్పు! నీవు నె రోజులు పెడితే...!'

బహుశః ఆయన సభ్యతకోసం గుండెలు బాదుకోలేదుగాని అంత మాటలన్నాడు. 'కాకా'కు పడేది లేదు నరసింహామూర్తి యి వా ళ అనుకున్నాను.

నాకు చిర్రెత్తుకొచ్చింది. సెలవు అడిగితే యివ్వడు. పైగా ఉపన్యా సాలిస్తాడూ! నేనేం స ర దా గా సెలవుపెట్టి సినిమాకు వెళ్తున్నానా? లేకపోతే క్రికెట్ మ్యాచ్‌కు వెళ్తు న్నానా? నా పెళ్ళికి... నా స్వంత పెళ్ళికి వెళ్తుంటే కాదంటాడా? ఈ శిక్షకు నేరమేమిటి? సహింతునా? నే సహింతునా? అని పాడుకుని పైకి ఏం మాట్లాడలేను.

ఆయనే ఉపన్యాసం కంటిన్యూ చేస్తూ అన్నాడు.

'చూడు సుబ్బారావ్! నీకున్న సెలవుల న్ని ఇ ప్పుడే వాడేసుకుంటే ము దు ముందు ఎంత నష్టమో నీకెలా తెలుస్తుంది? అనుభవం ఉండాలోయ్! ఓ వారం రోజులకు... మరే అను కు శాంక్షన్ చేస్తాను. అదీ చ క సొ , పె ్ళ అంటు న్నావు గ బట్టి .'

నాలో స నం నశించిపోయింది. ఇంతసేపు అడిగి యిదా నీవు చేసే నిర్వాక ం యుగం ఉషారు వచ్చి పోయింది. ంజులవేపు చూసేను. నేనేం చెబుతాం అ సెవుమిషను మీద నేళ్ళు చెస్తున్న ట్యం గి పోయింది.

'ఒరేయ్ ... పి చ్చి వె ధ వా! లొ గకు గ క లొంగకు. ఇప్పటి దాక ధైర్యంగా 'రెక్ లెస్'గా జవాబు చెప్పి యింత మె త్తబడు తున్నావా, చిట్టి త డ్రి దబాయించు ఇది నీ పెళ్ళి... నీ పెళ్ళి సుబ్బారావ్!' అన్ని వైపులన ంచి సినిమాలోలా వే గొంతు లు అ రు స్తు న్నా యి. టేబుల్ మీద ఫోను, ఆఫీసర్ కాలింగ్ బెల్, మంజుల హోల్డా సైపు అన్ని 'లీవ్!... లీవ్!' అని అరుస్తున్నట్లనిపించింది. వా టి ని అదుపులో పెట్టాలని గట్టిగా అరిచేను '...ఆగండి! అస ఆ న్నా క నా గొంతు నాకే గట్టిగా గంభీరంగా

వినిపించింది. ఆయన జేబురుమా లుతో తుడుస్తున్న కళ్ళజోడు క్రింద టేబులు మీదపడింది. నా వైపు వింతగా చూస్తున్నాడాయన. మంజులకళ్ళు పెద్దవయ్యాయి. చేతులు గుండెల మీదకు వెళ్ళేయి. రెండు చేతులూ పేంటు జేబుల్లో పెట్టుకుని గొంతు సవరించుకున్నాను. మంజుల వైపొకసారి చూసి ఆయన వైపు తిరిగేను.




'మిస్టర్ డి. నరసింహామూర్తి గారూ! నే చెప్పేది జాగ్రత్తగా వినండి...

'ఇది నా వ్యక్తిగత సమస్య .. నా పెళ్లి .. విన్నారా? ఈ పెళ్లి నాది. నే నడిగింది, నా పెళ్లికి లీవు మీరు యిచ్చేకేసేంది ఆ ప్రసక్తే లేదిందులో. నేను నెలరోజులు అప్లై చేసేను. మీరు గ్రాంటు చేయాల్సిందే. అసలు గ్రాంటు చేయననటానికి మీ రెవరు? ఈ లీవు మా కష్టార్జితం మా ప్రివిలేజ్... మా హక్కు... మీరింతమంది లీవు కావాలో మొర్రో అంటే "యివ్వనో" అంటారూ జ్వరం వచ్చిందంటే ధర్మామీటరు పట్టుకు వెళ్లి చూస్తారూ! తలనొప్పి అంటే స్వంత ఖర్చుతో యాస్ప్రో కొనిస్తారూ? సత్యనారాయణ వ్రతం చేసుకోవాలంటే ఆఫీసునుంచి వెళ్ళి చేసుకూ గూడదూ - అంటారూ? ఇంతమందిని కష్టపెట్టి మీరేం బావు కొంటారు? పెద్దవారుకద మీకిదేం పాడు బుద్ధి... ఎవరి సంగతి నా కెందుకుగాని నాకు శాంక్షన్ చేయాల్సిందే! చేయనంటారూ... మీ ఖర్మ యిదిగో టిక్కెట్టుకూడ రిజర్వు చేయించాను... యిక మీ యిష్టం జాగ్రత్తగా ఆలోచించి మీకెలా వీలయితే అలా చేయండి' కాలేజి డిబేట్లలో పాల్గొన్న అనుభవం అక్కరకు వచ్చింది. "మెల్లగానయ్యా!" అని ఆయన అంటున్నా వినిపించుకో

కుండా ఆవేశంగా చెప్పుకు పోతున్న వాడిని ఆగి జేబులో రుమాలు తీసి ముఖం తుడుచుకుంటుంటే ఎదురుగా టేబుల్ మీద ఏదో తపీమని పడ్డట్లు శబ్దం అయింది. ఏమిటా అని చూసేసరికి నాకు మతిపోయినంత పనైంది, సరసి హస్తూర్తి తల టేబుల్ మీద ఉంది, మిగతాభాగం కుర్చీలోనే వుంది. మంజుల నావైపు సగర్వంగా చూసేను. ఆమె కళ్ళలో 'అప్రీసియెషన్' తొంగి చూస్తున్నది.

ఒక నిముషం ఆగి ఆయనే లేచారు. లేస్తూనే 'సుబ్రావ్! అబ్బ... అబ్బ. ఏం అర్గ్యుమెంటోయ్! డ్రాఫ్టులో యిలాగే వ్రాసే వంటే ప్రమోషన్ తప్పదనుకో... అబ్బ... అబ్బ.. '

ఆశ ఎక్కువయింది. గ్రాటుటీ అయినంత సంబరం వేసింది. అభినందనలు 'ఎక్నాలెడ్జ్' చేస్తున్న సూచనగా పెదవులు చెవులదాక తీసుకువెళ్ళే ప్రయత్నంలో ఉన్నాను. కానిఆయన ఆ తరువాత అన్న మాటలు విని మళ్ళీ 'మొదటికొచ్చాడురా భగవంతుడా' అనిపించింది.

'సరే యింతవరకు వచ్చాము కాబట్టి చెబుతున్నాను. నీకు వారం కన్న ఎక్కువ శాంక్షన్ చేయను. ఏం చేస్తావో... పెళ్లి చేసుకునే వస్తావో... సరదాగాయిక్కడేగడిపేస్తావో యిక నీ యిష్టం!'

'ఎందుకు చేయరు?'

'చేయనంతే! నా యిష్టం.'

'మీ యిష్టమేమిటి బోడిష్టం. అసలు చేయననటానికి మీరెవరు!'

'ఈ ఆఫీసుకు హెడ్డును.'

నాకిక ఏం జవాబు చెప్పాలో తెలియలేదు. ఎలాగో దిగాం. అంతు తేల్చుకోవాలందే.

'ఏమైనా సరే మీరు శాంక్షన్ చేయాల్సిందే!'

'చెయ్యను'

'చేయాలి.' బిగ్గరగా అరిచేసేను.

ఆయన ఒక నిముషం ఆగి అన్నారు.


'అనవసరంగా గొంతు చించుకోకు. వచ్చే యియర్ ఎండింగ్. తెలుసుగా మీ కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు పంపాలని.'

నన్ను బెదిరిస్తాడా! నాకు మా భాషలో చెప్పాలంటే తిక్కరేగింది. 'నీ యిష్టం వచ్చినట్లు చేసుకోపో! ఇదిగో టిక్కెట్టుకూడ తెచ్చుకున్నాను తెలిసిందా!' బిగ్గరగా అరిచేను.

*

ఇంకేమి చేసేవాడినో తెలియదు. ఎందుకంటే మాంచి సీక్వెన్సులో రీలు కట్టయినట్లు బంగారంలాటి కల పాడ్చేశాడు కొలీగ్ రామ్మూర్తి.

'ఏమిటోయ్! భగవాన్లూ. నిద్రపోవటమే కాకుండా సెలవు... వెళ్తున్నాను... టిక్కెట్టు అంటూ కలవరిస్తున్నావ్! ఆఫీసర్ కలలో కనపడాడేవిటి?' అని తట్టి లేపు




తున్నాడు రామ్మూర్తి, నేను మళ్ళీ వాస్తవికతలో పడేసరికి.

వాడికి జవాబు చెబుదామని నోరు తెరిచానో లేదో ప్యూను నర్సయ్య వచ్చి అయ్యగారు పిలుస్తున్నార చెప్పేడు. తెరిచిన నోరు యిలాగే తెరుచుకుని అతని వెనుక బయలు దేరాను. 'రాజు వెడలె...' పాడుకుంటూ.

స్వింగుడోర్సు తెరుచుకుని లోపలికి వెళ్ళేను అయన నా లీవు కాగితమే గాబోలు చూస్తున్నాడు నాకు వచ్చిన కలే అయనకు వస్తే నేనేం అయ్యేటట్లు?

ఏం ఉపోద్ఘాతం లేకుండానే "ఏమోయ్ సుబ్బారావు! పెళ్ళికి లీవు గావాలా? కంగ్రాచ్యులేషన్స్. పదిహేను రోజులకు చేస్తానోయ్. కాగానే వచ్చేయ్!" అన్నారు.

ఏమనాలో నా కర్థం కాలేదు. నేనే నయమనిపించింది. అంజనేయులు పెళ్ళికి వెళ్తాను లీవిమ్మంటే మూడ్రోజులు గ్రాంటు చేసేడు. పాపం! పారాణి ఆరకముందే ఫైళ్ళ మధ్య చిక్కుకున్నాడు. పదిహేను రోజులు చేయటం నా అదృష్టం.

ఇక బేరం చేయటం కూడ మంచిది గాదు.

'ఇంతకు మామగారి దేవూరనావ్ కే?'

'నేనేమి అనలేదే?' అనబోయి ఎదటి మనిషి రామ్మూర్తిగారు నరసింహమూర్తిగారని గుర్తొచ్చి 'తెలీదండి' అన్నాను.

ఆయనకు షాక్ కొట్టినట్లయింది. కళ్ళజోడు తీసి కళ్ళు ఆశ్చర్యంగా చూసేయి.

'అదేమిటోయ్? అమ్మాయినన్నా చూసేవా?'

'అయ్యా నరసింహమూర్తిగారూ! ఆ అమ్మాయి పేరు నాకు తెలియక ముందే విశాఖపట్నంలో మా అన్నయ్య చూసేడు. వాళ్ళ నాన్నగారూ వాళ్ళు ఎక్కడో మంచి ఉద్యోగంలో ఉన్నారట నేను ఆయన్ని చూడ్లేదు. నన్ను ఆయన చూడ్లేదు. మా యింటిలో నూ అంతే. అమ్మాయికి అబ్బాయి ... అబ్బాయికి అమ్మాయి నచ్చాక ... ఈ గొడవలన్నీ ఎందుకు? అని మా అన్నయ్యే యీ పెళ్లికి కారకుడు. అయ్యా! అదీ కథ' అన్నాను.

'మీ అన్నయ్య పేరేమిటి?'

చెప్పేను.

'అమ్మాయి పేరేమిటన్నావ్?'

పెద్దవాడు, తండ్రి లాటివాడు పేరడుగుతుంటే సిగ్గేసింది. పేరు కూడ చెప్పేను మనసులో శుభలేఖ పంపుతాన్లేవోయ్, భగవాన్లూ అనుకుంటూ.

నేను సిగ్గుపడటం చూసేనేమో ఆయన సన్నగా నవ్వేరు. ఆయన పనిలో ఆయన మునిగిపోయారు. చెప్పేసి బయటపడ్డాను స్వింగుడోర్లు నా వెనుక శబ్దం చేస్తుండగా.

సెలవు గ్రాంటు అయినందుకు అందరికీ 'శాంతి' చేయించేక యింకాస్త ఆశ్చర్యకరమయిన విషయం తెలిసింది. నాకు లీవు అడిగినంత వరకు అంటే 30- అక్షరాల ముప్పయిరోజులకు గ్రాంటుఅయింది. అంతా కలిసి 'మాస్'గా స్పృహ కోల్పోయి మేలుకున్నాము. 'బాను నీ మీద కుట్ర పన్నుతున్నాడోయ్! నాయనోయ్!' అని అంతా నాకు చెప్తున్న నాకు మాత్రం నరసింహమూర్తిగారికి మతి మాత్రం ఖాయంగా పోయిందనిపించింది.

కాని నా తప్పుడు తెలియదు. పెళ్ళిలో పీటలమీద ఆయన్ని మామగారి స్థానంలో చూసి మతి పోగొట్టుకోవాల్సింది నేనేనని!

●●●